## ప్రతిపక్షాలను నమ్మితే కారుచీకట్లే



అల్వాలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 23: గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓట్లు వేస్తే ఐదేండ్లు పల్లెల్లో కారు చీకట్లే దర్శనమిస్తాయని వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అహ్మద్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ అల్వాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు ఎప్పుడో విస్మరించారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల గుండెలకు తాకడంతో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధు, రాజయ్య, లక్ష్మణ్, సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే వృథా



రాయపోల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపోల్, నవంబర్ 23: కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విద్యార్థి జేఏసీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రాంపల్లి సతీశ్ అన్నారు. బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా రాయపోల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేస్తే పేదల బతుకులు మారుతాయని, మరో పార్టీకి వేస్తే చెత్తకుండిలో వేసినట్లవుతుందని చెప్పారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు పంబాల శ్రీనివాస్, నాయకులు విష్ణుమూర్తి, స్వామి, శ్రీకాంత్, భాను, సాయిబాబు, బాలకృష్ణ, స్టాలిన్, బన్ని, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బీఆర్ఎస్



ఎల్కల్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ములుగు జడ్పీటీసీ అర్జున్‌గౌడ్, తదితరులు

రాయపోల్, నవంబర్ 23: పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అండగా ఉంటూ వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామ ఇన్‌చార్జి, ములుగు జడ్పీటీసీ అర్జున్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన బక్కం సత్యనారాయణ ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం అండగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలాకుమార్, ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తొర్రి మల్లేశం, రాజయ్య పాల్గొన్నారు.

# దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**



మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, కత్తి కార్తీక సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక, నవంబర్ 23: దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక నేతృత్వంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు దుబ్బాక బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి, అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇటీవల కాంగ్రెస్ నుంచి కత్తి కార్తీక బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కత్తి కార్తీక వర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే కత్తితో దాడి చేసి దవాఖాన పాలుజేశారని ఆరోపించారు. ఆ సమయంలో తమకు అండగా నిలిచిన పార్టీ శ్రేణులకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున ప్రచారంలో జోరు పెంచాలని కోరారు. అనంతరం కత్తి కార్తీక మాట్లాడుతూ.. ప్రభాకరన్నకు భారీ మెజార్టీతో గెలిపించేందుకు తామంతా సైనికులుగా పని చేస్తామని చెప్పారు. దుబ్బాకలో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్ దక్కకుండా చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితా భూంరెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, శ్రీనివాస్, స్వామి, నాయకులు అబ్బుల రాజలింగంగౌడ్, పొలబోయిన నారాగౌడ్, కిష్టారెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు



దుబ్బాకలో కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న నాయకులు

దుబ్బాక టౌన్, నవంబర్ 23: దుబ్బాక నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని దుబ్బాక మాజీ సర్పంచ్ వడ్లకొండ సుభద్రాశ్రీధర్, కౌన్సిలర్లు ఆస యాదగిరి, లొంక రాజవ్వ, గొనెపల్లి దేవలక్ష్మీసంజీవరెడ్డి, పల్లె మీ రామస్వామిగౌడ్, పులిగారి కల్పన ఎల్లం, ఏఎంసీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. గురువారం దుబ్బాక పట్టణంతోపాటు చెల్లాపూర్ వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమైఖ్య పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాగు, సాగునీటి వసతులు లేక కరువుతో అల్లాడిందన్నారు. నేడు బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా పచ్చటి పంట పొలాలు, సాగు, తాగునీరు పుష్కలంగా ఉందన్నారు. మాయమాటలు, మోసపూరిత వాగ్ధానాలు చేసి ప్రజలను మభ్యపెట్టే బీజేపీ, కాంగ్రెస్‌ల మాటలను నమ్మొద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గడపగడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయనున్న మ్యానిఫెస్టోను, సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ పురిటిగడ్డ దుబ్బాకలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం తథ్యమని, భారీ మెజార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఎదుర్కొంటున్న కష్టకాలాన్ని పార్టీ శ్రేణులు భుజాన వేసుకొని ఆయనకు విజయాన్ని అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొట్టె ఇందిర, పండు, గొనె మధు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యువతకు అండగా ఉంటా..

రాయపోల్, నవంబర్ 23: గ్రామాల్లో యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండంలోని ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన యవకులు మహేందర్, అభిలాష్, చిదుగు భాను, స్వామి, వేణు, కమలాకర్, కరుణాకర్, వెంకటేశ్, శివ, నవీన్ తదితరులు భారీ సంఖ్యలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దుబ్బాకలో రఘునందన్‌రావు మాటలను నమ్మి గెలిపిస్తే ఎన్నికల తర్వాత పత్తలేకుండా పోయి మళ్లీ ఓట్ల కోసం రావడం సిగ్గు చేటన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దుబ్బాకలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల యూత్ నాయకులు సయ్యద్ రలీలొద్దీర్, ముత్యంగారి స్వామి, నక్క సురేశ్ పాల్గొన్నారు.



మెదక్ ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పర్‌పల్లి యువకులు

# ఎంపీ ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయం

**బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి**



తొగుటలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకులు

తొగుట, నవంబర్ 23: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. తొగుటలోని పార్టీ కార్యాలయంలో బీజేపీకి చెందిన బండారి వేణు, గౌరారం సుమన్, సీహెచ్ వంశీ, బండారి శివకుమార్, సీత మధు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలో గెలిచిన రఘునందన్‌రావు పైసా పనిచేయలేదని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మల్లన్నసాగర్‌తో తొగుట మండలంలోని వెంకట్‌రావుపేట, రాంపూర్, చందాపూర్, లింగాపూర్, ఎల్ బంజేరుపల్లి, జప్తిలింగారెడ్డిపల్లి తదితర గ్రామాలు పోతాయని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. అలాంటిది ఏమీ లేదని మంత్రి హరీశ్‌రావు నిండు అసెంబ్లీలో చెప్పారని తెలిపారు.

### రేపు తొగుట మండలంలో ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంలో గురువారం తొగుట మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి కొత్త మంజులత, జడ్పీ చైర్‌పర్సన్‌వేలేటి రోజా రాధాకృష్ణశర్మ, సోలిపేట సతీశ్‌రెడ్డి ప్రచారం చేయనున్నారు. ఉదయం 8 గంటలకు లింగంపేట నుంచి మొదలై కాన్గల్, తుక్కాపూర్ ఎక్స్‌రోడ్, తుక్కాపూర్, ఎల్లారెడ్డిపేట, వడ్డెర కాలనీ, పెద్దమాసాన్‌పల్లి, ఇందిరానగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకరవర్మ, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతు బంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుతారి రమేశ్, అనిల్, చిప్ప నర్సింహులు, రామచంద్రం, ప్రశాంత్ ఉన్నారు.